అసంపూర్తి రోడ్డుతో అవస్థలు

- నాలుగేళ్లుగా పూర్తికాని దుబ్బకాల్వ రోడ్డు
- నిధులు సరిపోక మధ్యలోనే నిలిపివేసిన కాంట్రాక్టర్
- ప్రజలకు తప్పని ప్రయాణ కష్టాలు

మునుగోడు: మండలంలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైయినా దుబ్బకాల్వ గ్రామానికి మునుగోడు మండల కేంద్రం నుంచి చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా మారి అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో ఆ గ్రామస్తులు, వివిధ వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి 2020లో ప్రభుత్వం పక్కా బీటీ రోడ్డు మంజూరు చేసింది. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ పథకం కింద రూ.3.12 కోట్ల నిధులు మంజూరయ్యాయి. టెండర్ పద్ధతిన పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ అదే ఏడాది పనులు ప్రారంభించి 2022లోపు పూర్తి చేయాల్సి ఉన్నా.. 2021లో ఆలస్యంగా పనులు ప్రారంభించారు. అయితే పనులను 2023 సంవత్సరం వరకు చేపట్టి అసంపూర్తిగా వదిలేశాడు.

పనులు ఇలా..

మండల కేంద్రం నుంచి దబ్బుకాల్వ గ్రామానికి 3 కిలోమీటర్ల దూరం ఉంటుంది. దీంతోపాటు పక్కనే ఉన్న కొరటికల్ గ్రామం వరకు ఉన్న 6.7 కిలోమీటర్ల దూరం వరకు ఈ బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిధులు మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభంలో మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని భట్లకాల్వ కాలనీలో ఉన్న దాదాపు 600ల మీటర్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా దానిని వేయకుండానే వదిలేశారు. అంతేకాకుండా కొరటికల్ గ్రామ శివారులోని వంతె నుంచి దుబ్బకాల్వకు వచ్చే రోడ్డులో కిలోమీటర్ వరకు రోడ్డు వేయకుండా కేవలం కంకర పోసి వదిలేశారు. అంతేకాకుండా ఆ రోడ్డు మునుగోడు గ్రామ శివారులోని లక్ష్మీదేవిగూడెం సమీపంలోని మర్రివాగు, కొరటికల్–దుబ్బకాల్వ గ్రామాల మధ్య గల పెద్దవాగులో నిర్మించాల్సిన వంతెనల పనులు మొదలుపెట్టలేదు.



భట్లకాల్వ కాలనీ వద్ద సీసీ వేయకపోవడంతో బురదమయంగా మారిన రోడ్డు

ఇబ్బందుల్లో ప్రయాణికులు

నాలుగేళ్ల క్రితం ప్రారంభించిన రోడ్డు పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. ప్రధానంగా భట్లకాల్వ కాలనీలో వేయాల్సిన సీసీ రోడ్డు వేయకపోవడంతో రోడ్డంతా గుంతలమయంగా మారి చిన్నపాటి వర్షం కురిసినా బురదకుంటలా మారిపోతుంది. అంతే కాకుండా కొరటికల్ గ్రామ శివారులో రోడ్డుపై కంకర రాళ్లు తేలి ఉంది. దీంతో ఆ రోడ్డు వెంట రాకపోకలు జరిపే వాహనదారులు రోజుకు ఒక్కరు ఇద్దరు చొప్పున కిందపడి గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దుబ్బకాల్వ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేసి తమ ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందిగా ఉంది



మా గ్రామానికి మంజూరైన రోడ్డు పనులు పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేశారు. దీంతో మేము రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా పడుతున్నాంము. భట్లకాల్వ కాలనీలో సీసీ రోడ్డు నిర్మించకపోవడంతో వర్షం వచ్చినప్పుడు రోడ్డుపై నీరు నిలిచి బురదగుంతలా మారిపోతోంది. వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలి.

– బెల్లి పూర్ణచందర్, దుబ్బకాల్వ, గ్రామస్తుడు

నిధులు సరిపోక పనులు నిలిచాయి



రోడ్డు నిర్మాణానికి మంజూరైన నిధులు సరిపోకపోవడంతో పనులు మధ్యలోనే నిలిచాయి. అదనంగా మరో రూ.85 లక్షలు అవసరం ఉండడంతో నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాం. ఇటీవలే గ్రామీణ నూతన బీటీ రోడ్ల నిర్మాణం కింద రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు పునఃప్రారంభిస్తాం.

– సతీష్‌రెడ్డి, పీఆర్ ఏఈ, మునుగోడు

లడ్డూ వివాదంపై విచారణ జరిపించాలి



నకిరేకల్ : శాంతి ర్యాలీలో పాల్గొన్న హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు

నల్లగొండ టూటౌన్: తిరుపతి పుణ్యక్షేత్రం లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన జిల్లా మహిళా అధ్యక్షురాలు పాలకూరి రమాదేవి డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న అన్యమతస్తులను వెంటనే తొలగించాలన్నారు. హిందూ దేవాలయాలపై పెత్తనం చేసే దేవాదాయ శాఖను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, చింతా ముత్యాల్‌రావు, విజయ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో శాంతీ ర్యాలీ

నకిరేకల్: తిరుమల తిరుపతి దేవాస్థానం లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపి భక్తుల మనోభావాలను దెబ్బతిసినందుకు నిరసనగా హిందు ధార్మిక సంస్థలు, హిందు బంధువుల ఆధ్వర్యంలో సోమవారం నకిరేకల్‌లో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిల్ ఇన్‌చార్జి చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయాల చైర్మన్లు బ్రహ్మదేవర పద్మావతి, బ్రహ్మదేవర రవిశంకర్, గండా వెంటకయ్య, వనమా వేంకటేశ్వర్లు, ఉప్పల రమేష్,కోటగిరి శ్రీనివాస్,పబ్బతి వెంకన్న,జోర్రిగల శ్రీనివాస్, గజ్జల సూర్యప్రకాష్, ప్రతినిధులు పందాల వసంత, బొల్లం సైదమ్మ, ఎరుకల లక్ష్మి, గుండా అరుణ, వీరవెల్లి రఘునాథ్, రేపాల స్వాతి, కోటగిరి విజయ,గర్రె ఝాన్సీ, సంధ్య పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు

నార్కట్‌పల్లి: తెలంగాణ ప్రభుత్వం సోమవారం వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లాకు చెందిన అభ్యర్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఇందులో నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన పానుగంటి రాఘవేంద్ర జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 79.57శాతం మార్కులు పొంది జిల్లాస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. అలాగే మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన మాండ్ర శివప్రసాద్ ఎస్‌జీటీ విభాగంలో 80.63శాతం మార్కులతో జిల్లాస్థాయిలో 8వ ర్యాంకు సాధించారు.




పానుగంటి రాఘవేంద్ర, మాండ్ర శివప్రసాద్

ఎస్ఏ సోషల్ విభాగంలో 5వ ర్యాంకు

నల్లగొండ: డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 79.07 మార్కులతో శాలిగౌరారం మండలం ఆకారానికి చెందిన వలిశెట్టి యాదగిరికి జిల్లా స్థాయిలో 5వ ర్యాంకు సాధించారు. గతంలో ఈయనకు సీఆర్‌పీ, పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలు వచ్చిన వాటికి వెళ్లలేదు. టీచర్ కావాలనే లక్ష్యంతోనే వచ్చిన రెండు ఉద్యోగాలను వదిలేశానని యాదగిరి 'సాక్షి'కి తెలిపారు.



వలిశెట్టి యాదగిరి

ఎస్‌జీటీలో 41 ర్యాంకు

నకిరేకల్: మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పుట్ట సైదులు సతీమణి భవాని సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీ విభాగంలో జిల్లా స్థాయిలో 41వ ర్యాంకు సాధించింది. ఇటీవల విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లోనూ యాదాద్రి జోన్ స్థాయిలో 24వ ర్యాంకు సాధించింది. ఆమె భర్త పుట్ట సైదులు ప్రస్తుతం రామన్నపేట మండలం ఇంద్రపాలనగరంలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

క్రీడలతో స్నేహసంబంధాలు మెరుగు

కట్టంగూర్: క్రీడలతో విద్యార్థుల్లో స్నేహసంబంధాలు మెరుగుపడతాయని కట్టంగూర్ ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. సోమవారం మండలంలోని చెర్వుఅన్నారం హైస్కూల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ పురుషుల, మహిళల హ్యాండ్ బాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీల్లో 150 మంది క్రీడాకారులు పాల్గొనగా పురుషులు, మహిళల జిల్లా జట్ల ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 9 నుంచి 11 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే 53వ తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కందాల రమా, ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్‌బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, ఉపాధ్యాయులు రాంమోహన్‌రెడ్డి, శ్రీనివాస్, నరహరి, నాగేష్, సంపత్ కుమార్, లింగయ్య, మంగ, కవిత, చైతన్యకుమార్, నందిని, గుప్తా, మల్లేష్, శంకర్, నరేష్ ఉన్నారు.



జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల 'స్వచ్ఛతా సేవా'



ఛాయాసోమేశ్వరాలయంలో శుభ్రం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

రామగిరి(నల్లగొండ): నీలగిరి మున్సిపల్ పరిధిలోని పానగల్‌లో గల ఛాయాసోమేశ్వరాలయంలో నల్లగొండ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరాజు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జి.అమరావతి, వై.చైతన్య సుధ, డాక్టర్ జి.సరిత, డాక్టర్ కె.వనజ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాల ఆధ్వర్యంలో..

ఎన్జీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల నుంచి రోడ్డు వెంట ఉన్న చెత్త శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఎంజీయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ పి. మద్దిలేటి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎం.వెంకటరెడ్డి, ఎన్.కోటయ్య , కె.శివరాణి, ఏ.మల్లేశం, అనిల్ కుమార్, ఎం. సావిత్రి, పీఆర్‌ఓ డాక్టర్ వెల్దండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్

నల్లగొండ రూరల్: యువజనోత్సవాల్లో వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన నల్లగొండ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ (బీజెడ్‌సీ) ఫస్టియర్ విద్యార్థిని దేవులపల్లి రేవతికి సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు జ్ఞాపిక అందజేసి అభినందించారు. రేవతి జిల్లాస్థాయిలో కవిత, వ్యాసరచన పోటీల్లో బహుమతులు పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సాంస్కృతిక విభాగం కన్వీనర్ వీరన్న, రాంరెడ్డి, మల్లికార్జున్, నరేష్ ఉన్నారు.

లక్కీ లాటరీల పేరుతో మోసం చేస్తే చర్యలు

చండూరు: మండలంలోని కొన్ని గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా కొందరు వ్యక్తులు లక్కీ లాటరీ పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చండూరు ఎస్‌ఐ వెంకన్న హెచ్చరించారు. ఈ మేరకు అయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'రూ.100, రూ.200, రూ.99, రూ.51 కొట్టు .. మేకను పట్టు' అంటూ ప్రజలను మభ్యపెట్టి అక్రమ దందా చేసే లక్కీ లాటరీ స్కీమ్‌లను తెలంగాణ ప్రభుత్వం నిషేధించిందని పేర్కొన్నారు. దీన్ని ప్రజలంతా గమనించాలని కోరారు.

నిర్వాహకులకు పోలీస్ కౌన్సిలింగ్

మర్రిగూడ: దసరా పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో ప్రజలను లాటరీల పేరుతో మోసం చేయొద్దని మర్రిగూడ ఎస్‌ఐ కె.రంగారెడ్డి అన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారమైన రూ.వంద కొట్టు మేకను పట్టు₹ బంపర్ డ్రాను నిర్వహించే నిర్వాహకులను సోమవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి నోటీసులు అందజేశారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఎస్‌ఐ హెచ్చరించారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టౌన్: నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన దళితుల శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకుని సమాధులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్‌మాదిగ కోరారు. ఈ మేరకు సోమవారం నక్కలపల్లి గ్రామస్తులతో కలిసి నల్లగొండలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెమిడాల పరశురాములు, శ్రీపతి సైదులు, గద్దపాటి సైదులు, రవికుమార్, వెంకటేశం, కుమార్, కృష్ణ, జిల్లా యాదగిరి, గడ్డం కాశయ్య పాల్గొన్నారు.

అందరికీ రేషన్ కార్డులివ్వాలి

నల్లగొండ టౌన్: అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మల పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో అనుంతుల శంకరయ్య, మధుసూదన్‌రెడ్డి, రాము, ఎం.సునీత, యాదగిరి, నరేందర్, అశోక్, జయశ్రీ, సంతు, అంతమ్మ పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నీలగిరిలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు

కేతేపల్లి: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం కేతేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో గ్రామ పంచాయతీల కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించామని మండల వైద్యాధికారి అర్చన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, మూసీ ఏఈ మమత, ఏపీఎం బి.యాదమ్మ, కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తిప్పర్తి ఎస్‌ఐగా సాయి ప్రశాంత్



తిప్పర్తి: తిప్పర్తి ఎస్‌ఐగా సాయి ప్రశాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్‌ఐ రాజు పదోన్నతిపై వెళ్లగా ఆయన స్థానంలోకి సూర్యాపేట పీసీఎస్‌లో పనిచేస్తున్న సాయి ప్రశాంత్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

చండూరు: ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలామంది రైతులు రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజాచారి, నలపరాజు రామలింగయ్య, బొల్గూరి నరసింహ, రామచంద్రయ్య, తీర్పారి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు ఈదుల భిక్షంరెడ్డి, చాపల శ్రీను, నూదనబోయిన రమేష్, భాస్కర్, బూడిద సురేష్ పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

కేతేపల్లి: కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలెవరూ రాలేదు. దీంతో ఒక్క దరఖాస్తు కూడా అధికారులకు అందలేదు. ప్రజావాణి నిర్వహించేందుకు వచ్చిన అధికారులు, సిబ్బంది దేఖాశీగా కూర్చొని వెళ్లారు.

హెచ్‌ఎంలకు సన్మానం

చిట్యాల: మండలంలోని చిట్యాల, పెద్దకాపర్తి జెడ్పీహెచ్‌ఎస్‌ల హెచ్‌ఎంలు కొనసం కరుణాకర్‌రెడ్డి, సుంకర పద్మజ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిపి వీడ్కోలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిని ఘనంగా సత్కరించారు. చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర నాయకుడు సుంకరి భిక్షంగౌడ్, ఉపాధ్యాయులు గోగికార్ మాధవి, కోణం శ్రీనివాస్, సైదులు, పెద్దకాపర్తిలో జరిగిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ముద్దసాని వెంకటరమణారెడ్డి, నరేష్, ఆవుల జానయ్య, తిమ్మయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ముగిసిన హిందీ భాషా పక్షోత్సవాలు

నల్లగొండ: ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో నల్లగొండలో ఈనెల 17నుంచి నిర్వహిస్తున్న హిందీ భాషా పక్షోత్సవాలు సోమవారం ముగిశాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు ఎఫ్‌సీఐ నల్లగొండ డివిజన్ మేనేజర్ హీరాసింగ్ రావత్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యక్షుడు కె.ఎస్.కె.ప్రసాద్, రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, రాజబాష మేనేజర్ కాసిరెడ్డి, హిందీ విభాగం సహాయకులు మమతషా పాల్గొన్నారు.

ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరమ్ మండల కోఆర్డినేటర్‌గా ఉమ



ఉమ

నార్కట్‌పల్లి: ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరమ్ మండలం కోఆర్డినేటర్స్‌గా నక్కలపల్లి హైస్కూల్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు మారోజు ఉమ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తేజస్విని సాహితి సంస్థ అధ్యక్షుడు పెండోటి సోము, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ, నార్కట్‌పల్లి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ చొల్లేటి బ్రహ్మాచారి, వైస్ చైర్మన్ రమేష్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి సత్యనారాయణ తదితరులు ఉపాధ్యాయురాలు ఉమకు అభినందనలు తెలిపారు.

పట్టుదలతో చదివితేనే ఉజ్వల భవిష్యత్



నృత్యం చేస్తున్న విద్యార్థినులు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఉపేందర్

నల్లగొండ రూరల్: పట్టుదలతో చదివితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని నల్లగొండ ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ అన్నారు. సోమవారం నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత సభ (ఫ్రెషర్స్ డే)ను నిర్వహించారు. ఈ సభకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పలువురు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



నల్లగొండ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డేకు హాజరైన విద్యార్థినులు

సంక్షిప్త సమాచారం

పీహెచ్‌సీల్లో మందుల కొరత తీర్చాలి

నల్లగొండ: జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలలో ఉన్న మందుల కొరతను తీర్చాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి సోమవారం నల్లగొండ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట చలకాని యాదయ్య యాదవ్, గ్యార సాలయ్య, మారగోని శ్రీనివాస్‌గౌడ్‌లు ఉన్నారు.

సీపీఎం బలోపేతానికి కృషిచేయాలి

శాలిగౌరారం: క్షేత్రస్థాయిలో సీపీఎం బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామంలో సోమవారం జరిగిన సీపీఎం మహాసభలో ఆమె మాట్లాడారు. అనంతరం గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా అన్నెబోయిన కిరణ్, సహాయ కార్యదర్శిగా బుర్రె సత్తయ్య ఎన్నికయ్యారు. మహాసభలో ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మక్క బుచ్చిరాములు, కల్లూరి లింగయ్య, సైదుల శ్రీను, గుండాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నాంపల్లి: ప్రభుత్వం అందజేస్తున్న నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్ షిప్ టెస్టు కోసం దరఖాస్తు చేసుకున్న నాంపల్లిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు సోమవారం యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ చేశారు. గతంలో స్కాలర్‌షిప్ సాధించిన విద్యార్థులకు బహుమతులును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, స్వామి వివేకానంద ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి శ్రీహరి, ఉపాధ్యాయులు జ్యోతి, నరేష్, నరేష్, వలంటీర్లు కేతన్, ఆశ్వేజ్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

క్లుప్తంగా

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు

నల్లగొండ: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా పలువురు సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

లండన్‌లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లండన్ పర్యటనలో భాగంగా సోమవారం లండన్‌లోని అంబేద్కర్ మ్యూజియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించినట్టు ఆయన తెలిపారు.

డీపీఆర్‌ను ఆమోదించాలి

మర్రిగూడ: డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, గడగోటి వెంకటేష్, రుద్రాక్షి శ్రీరాములు, పిట్టల రమేష్, చొప్పరి హనుమంతు, గిరి విష్ణు, సురిగి యాదయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



వినతి పత్రం అందిస్తున్న నాయకులు

చిట్యాల: వరి ధాన్యం, పత్తి చేతికొస్తున్న నేపథ్యంలో వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం, రైతు సంఘాల జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చిట్యాల తహసీల్దార్ కృష్ణనాయక్‌కు సోమవారం వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు లడే రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, సీపీఎం నాయకులు లక్ష్మీనారాయణ, కోనేటి రాములు, భిక్షం, రాములు పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాలు ప్రారంభించాలి

చండూరు: ప్రతి నియోజకవర్గ కేంద్రం, పాత తాలూకా కేంద్రాల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండశ్రీశైలం కోరారు. సోమవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి రైతులు దళారుల బారిన పడకుండా కాపాడాలన్నారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ జె.ధనుంజయగౌడ్, లింగయ్య పాల్గొన్నారు.

రజక మటన్‌షాపుల అసోసియేషన్ కార్యవర్గం

నల్లగొండ టౌన్: ఐలమ్మ రజక మటన్ షాపుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం నల్లగొండలోని చాకలి ఐలమ్మ భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కల్లకుంట్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా వట్టికోట శంకర్, కోశాధికారిగా వట్టికోట నర్సింహ, ఉపాధ్యక్షుడిగా కట్టకుంట్ల పరమేష్, సహాయ కార్యదర్శిగా వట్టికోట నర్సింహ, సభ్యులుగా గడ్డం నర్సింహ, కస్పరాజు వెంకన్న, పగిళ్ల నరేష్, చిక్కుల వెంకన్న ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి సీఐటీయూ నాయకులు నలపరాజు సైదులు ఎన్నిక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సైదులు, అనుముల లింగయ్య పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కమిటీ

కనగల్: టీఎస్ యూటీఎఫ్ కనగల్ మండల నూతన కమిటీని సోమవారం నల్లగొండలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎం.డీ.సయీదుద్దీన్, అనుముల రవీందర్ బాబు, ఉపాధ్యక్షులుగా ఉజ్జిని అశోక్, కె.పుష్పలత, కోశాధికారిగా పరిపూర్ణ, కార్యదర్శులుగా పద్మ, అరుణ, సురేష్, కర్ణాకర్, రాజు, నాగరాణి, చంద్రకళ, లలిత, కృష్ణ, సుశీలకుమారి, యాదగిరి, విజయ్ కుమార్, అఫ్రా, కళావతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమల్ల వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.నరసింహ, కే.రఫెల్, పగిళ్ల సైదులు, దాసరి ప్రభాకర్ పాల్గొన్నారు.